

# 4. కలంకారీ

– సమాచారం, ఛాయాచిత్రాలు సౌజన్యం శ్రీమతి మమతారెడ్డి మరియు దస్తకార్ ఆంధ్ర




**పాఠంలోకి ప్రవేశించేముందు:**

- పై కరపత్రాన్ని చదివారు కదా! • ఇప్పుడు మీరు కూడా ఒక ఆకర్షణీయమైన కరపత్రాన్ని తయారు చేయండి.
- ఇప్పుడు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన కలంకారీ అద్దకాలను గురించిన సంభాషణను విందాం.

(10వ తరగతి గదిలోనికి ఉపాధ్యాయిని ప్రవేశించగానే విద్యార్థులందరూ ఉత్సాహంగా అభివాదం చేస్తారు). తరువాత ...

**విద్యార్థులు** : టీచర్! మీరు చిత్రకళా ప్రదర్శన కోసం వివిధ రకాల చిత్రాలున్న వస్త్రాలను, వస్తువులను తెమ్మన్నారు కదా! మేమంతా తీసుకొచ్చాము.

**ఉపాధ్యాయిని** : చాలా సంతోషం. మీకు చిత్రకళను ప్రదర్శనాంశముగా ఇచ్చారు. కనుక మీరంతా తీసుకొచ్చిన వాటిని మీకు కేటాయించిన విభాగం (స్టాల్స్)లో ప్రదర్శించాలి. వాటి గురించి వివరించాలి.

**విద్యార్థులు** : మరి వాటి గురించి ఎవరు చెప్తారు?

**ఉపా** : నేను మీ అందరికి సహాయం చేస్తానులే. (విద్యార్థులంతా ప్రదర్శన వస్తువుల్ని ఉపాధ్యాయినికి చూపెడతారు. అందులోని ఒక పరదాని విప్పుతూ...) రియా! నీవు తెచ్చిన ఈ పరదా చాలా బాగుంది. ఇది కలంకారీ శైలిలో చిత్రించినది.

**రియా** : కలంకారీ అంటే ఏమిటి టీచర్?









ఉషా : చెబుతాను. మీరు ఆ అంశాలన్నింటిని ప్రదర్శన కొరకు నమోదు చేసుకోండి.

కలంకారీ అనగా వెదురుతో చేసిన కలంతో ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగించి వస్త్రాలపై బొమ్మలు చిత్రించే ఒక కళ. చిత్రకళలలో కలంకారీ శైలి చాలా ప్రాచీనమైన కళ. కలంకారీ పదంలోని 'కారీ' అనగా హిందీ, ఉర్దూ భాషలలో 'పని' అని అర్థం.

మహేష్ : ఈ కళ ఎక్కడెక్కడ ఉన్నది టీచర్?

ఉషా : దేశ విదేశాలలోనూ వస్త్రాలపై చిత్రించే ఈరకమైన కళ ఉంది.

కరీం : టీచర్! కలంకారీ కళ ఎక్కడ పుట్టింది?

ఉషా : చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో పుట్టింది.

స్వాతి : ఈ కలంకారీ చిత్రాలను ఎలా తయారు చేస్తారు టీచర్?

ఉషా : కలంకారీ చిత్రణకు ఓర్పు చాలా అవసరం. ఈ కళలో అంకితభావం ప్రకటితమవుతుంది.

- కలంకారీ కళాకారులు మొట్ట మొదటగా బట్టను చిత్రించే కాన్వాసు తయారుచేసుకొంటారు.
- దళసరిగా ఉండే చేనేతబట్టను పారే నీటిలో బట్టకు ఉన్న గంజి, పిండి పోయేవరకు నాలుగైదు సార్లు శుభ్రం చేస్తారు.
- ఈ ప్రక్రియలో సబ్బుకాని, మరేటువంటి రసాయనికాలు గాని వాడరు.
- తరువాత ఈ బట్టను గేదెపాలు, కరక్కాయల రసం కలిపిన మిశ్రమంలో ముంచి ఎండలో ఆరబెడతారు.
- ఈ విధంగా ఆరిన బట్ట కలంకారీ చిత్రణను సిద్ధమైనట్లే.
- చింతబొగ్గు కణికెలతో ఈ బట్ట మీద తమ హస్తకళానైపుణ్యంతో భావానికి తగినట్లుగా చిత్రాలను చిత్రిస్తారు.
- ఈ చిత్రాలను అన్నభేది ద్రావణంతో తుడుస్తారు. అప్పుడవి చెరగని నల్లరంగు చిత్రాలుగా తయారవుతాయి.

- ఈ విధంగా బట్టను ఉతికి, చిత్రాలు గీసి, రంగులు వేసి, ఎండబెట్టి కలంకారీ చిత్రణనుపూర్తి చేస్తారు.

**శ్యామల :** ఈ చిత్రాలకు రంగులు ఎలా వేస్తారు. టీచర్?

**ఉపా :** కలంకారీ చిత్రకారుల హస్త కళా కౌశల్యాన్ని చూడడం కనుల విందుగా ఉంటుంది. కళాకారులు కావలసిన రంగులో ముంచిన చిన్న గుడ్డను లేదా, దూదిని కలంకారీ కలంలో పెట్టి వ్రేలితో నొక్కుతారు. ఈ విధంగా కావలసినంత రంగు ద్రవాన్ని కలం గుండా ప్రవహింపజేస్తూ రేఖా చిత్రాల మీద వర్ణం వేస్తారు. నిపుణుల చేతిలో చిత్రాలు చైతన్యవంతంగా తయారవుతాయి. నాజూకైన వర్ణాల వాడకం వలన ఈ చిత్రాలు కంటికి ఇంపుగా చల్లగా ఉంటాయి.

**రాజు :** ఇందులో ఏరకమైన చిత్రాలుంటాయి?

**ఉపా :** కలంకారీ చిత్రణలో ముఖ్యంగా రామాయణం, మహాభారతం, శివపురాణాలలోని పాత్రలు కనిపిస్తాయి. దుప్పట్లు, దిండుగలీబుల మీద జంతు రూపాలు, వివిధ పుష్పాలతో కూడిన చిత్రాలను చిత్రిస్తారు. కుట్టుపనిని పోలివుండే జీవమున్న చెట్ల లాంటి ఆకృతులను కూడా చిత్రిస్తారు.వీటికి వాడే రంగులు ప్రకృతి సిద్ధమైనవి. కాబట్టి శరీరానికి హాని చేయవు. ఈ రంగులను కూరగాయలు, చెట్ల బెరడులు మొదలగు వాటితో తయారుచేస్తారు. కేవలం పరదాలు మొదలైనవే కాక గుమ్మటాలు, ఫైళ్ళు, పెన్‌స్టాండ్లు వంటి అనేక వస్తువులు తయారు చేయడం వల్ల గిరాకీ పెరిగి కళాకారుల జీవనోపాధికి సహాయకారిగా ఉంది. కలంకారి ప్రపంచ చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని పొందింది. మనమంతా ఇటువంటి కళాకారులను ప్రోత్సహిస్తూ చేయూతనిద్దాం.









## I. వినండి-సంభాషించండి.

1. లలితకళలలో మీకు ఏదంటే ఇష్టం? ఎందుకు ఇష్టమో వివరించండి.
2. నీకు ఏ కళలో ప్రావీణ్యతగలదో చెప్పు.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### పదజాలం పెంపొందించుకుందాం.

సంప్రదాయం = పూర్వకాలం నుంచి పాటిస్తున్న పద్ధతి; ప్రాచుర్యం = ప్రసిద్ధి; ప్రసిద్ధిగాంచిన = పేరు పొందిన;
పర్యాటకులు = సందర్శకులు; ప్రక్రియ = కార్యవిధానం



## III. కృత్యం

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి సూచనానుసారంగా కృత్యాలు చేయండి.**

### అ. జవాబులు రాయండి.

1. చేనేత బట్టను ఏవిధంగా శుభ్రం చేస్తారు.
2. కలంకారీ చిత్రాలు ఎందుకని కంటికి ఇంపుగా ఉంటాయి.

(పరిచ్ఛేదం: పుట సంఖ్య.... 42లోని "కలంకారీ కళాకారులు మొట్టమొదటగా ..... ఇంపుగా చల్లగా ఉంటాయి" వరకు)

### ఆ. కింది వాక్యాలను సరైన క్రమంలో అమర్చండి.

1. చిత్రాలను అన్నభేది ద్రావణంతో తుడుస్తారు.
2. చింతబొగ్గు కనికెలతో చిత్రాలను చిత్రిస్తారు.
3. మొట్ట మొదటిగా కాన్వాసును తయారు చేసుకుంటారు.
4. బట్టను 4, 5 సార్లు శుభ్రం చేస్తారు.

### ఇ. అర్థాలు జతపరచండి.

| 'క' వర్గం | 'చ' వర్గం |
|---|---|
| 1. సిద్ధము | ఎ. నేర్పు |
| 2. నైపుణ్యం | బి. తయారు |
| | సి. ఓర్పు |

### ఈ. స్వీయ స్పందన:

కలంకారీ చిత్రాల చిత్రీకరణ నీ సొంత మాటల్లో రాయుము.

## IV. వినండి-చర్చించండి-రాయండి.

**అ.**

1. కలంకారీ కళ అనగా ఏమిటి?
2. కలంకారీ కళను విదేశాలలో ఈ పేర్లతో పిలుస్తారు.
3. కలంకారీ చిత్రకారుల హస్తకౌశల్యం.
4. కలంకారీ చిత్రణలో చిత్రించబడు చిత్రాలు.

### అ. ఎవరు-ఎవరితో పలికిరి.

1. "మీకు చిత్రకళను ప్రధానాంశంగా ఇచ్చారు."
2. "కలంకారీ అంటే ఏమిటి టీచర్"
3. "కళలో అంకిత భావం ప్రకటితమౌతుంది."
4. "ఈ చిత్రాలకు రంగులు ఎలా వేస్తారు."

### ఇ. సరైన సమాధానం గుర్తించి రాయండి.

1. కలంకారీ చిత్రాలను ఈ ద్రావణంతో తుడుస్తారు ______________________

   అ. అన్నము    ఆ. అన్నభేది    ఇ. అన్నవిభేది

2. కలంకారీ కళ ఇక్కడ పుట్టింది ______________________

   అ. శ్రీకాకుళం    ఆ. శ్రీకూర్మం    ఇ. శ్రీకాళహస్తి

## V. స్వీయవ్యక్తీకరణ:

కలంకారీ చిత్రాల గురించి మీ అభిప్రాయం సొంతమాటల్లో రాయండి.

## VI. భాషావగాహన

**అ. వాచకము గుర్తించి రాయండి.**

1. స్వాతి  2. ఉపాధ్యాయుడు  3. బొమ్మలు  4. కరీం  5. పరదా

**ఆ. ఏకాలమో గుర్తించండి.**

1. దూదిని కలంకారీ కలంలో పెట్టి వ్రేలితో నొక్కుతారు. [ ]
2. కలంకారీ ప్రపంచ చరిత్రలో ఒక విశిష్టస్థానాన్ని పొందింది. [ ]
3. విద్యార్థులందరూ ఉత్సాహంగా అభివాదం చేస్తున్నారు. [ ]

**ఇ. గీత గీసిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించండి.**

1. <u>నేను</u> మీ అందరికీ <u>సహాయంచేస్తాను.</u>  2. <u>రియా!</u> నీవు తెచ్చిన ఈ పరదా <u>చాలా</u> బాగుంది.

**ఈ. సంధి చేసి రాయండి.**

1. శ్రవణ + ఆనందం  2. సిద్ధము + అయిన  3. ప్రదర్శన + అంశము  4. జీవము + ఉన్న

## VII.సృజనాత్మకత

**అ. ప్రకృతి సిద్ధమైన సామాగ్రితో గణపతి విగ్రహాన్ని తయారుచేసి, సహజ సిద్ధమైన రంగులు వేయండి.**

ఉదా: బీట్ రూట్ రసం → ముదురు గులాబీ రంగు

- **ఒక పరదాను ప్రకృతి సిద్ధమైన రంగులతో చిత్రించండి.**
- **మీరు తయారు చేసిన అద్దకాలను అధ్యయన కోణం (వాచన్ కోప్రా) లో ప్రదర్శించండి.**

**ఆ. ఆకృతిని 'లలిత కళలు – కళాకారులు' అను విధంగా పూరించండి.**

లలిత కళలు
- శిల్పం: [ ], శిల్పకారిణి
- నాట్యం: నర్తకుడు, [ ]
- సంగీతం: [ ], గాయని
- చిత్ర లేఖనం: [ ], [ ]
- కవిత్వం: [ ], కవయిత్రి

## VIII. ప్రాజెక్టుపని (జట్టుపని)

మహారాష్ట్రలోని ఆదివాసుల వార్లీ చిత్రకళ గురించి వివరాలు, చిత్రాలు సేకరించి ప్రదర్శించండి.

## IX. లేఖన నైపుణ్యాలు : ప్రకటన లేఖనం

పుట సంఖ్య : 41 లోని ప్రకటనను చదివి సూచనానుసారం కృత్యం చేయండి.

1. [ ] → ప్రకటనదేని గురించి | ఎన్ని రోజులు → [ ]
1. [ ] → స్థలం | ప్రకటనలోని వస్తువులు → [ ]

## నేనివి నేర్చుకున్నా.


1. కలంకారీ చిత్రకళ దాని చరిత్ర–ప్రాముఖ్యత.
2. సాంప్రదాయ కళలకు చేయూతనిచ్చి కాపాడాలి.



9IUHKQ

**ఉ.సూ:** కళల గురించి విద్యార్థులకు పరిచయం చేయండి

మౌనపఠనం



# వార్లీ చిత్రకళ

(ఈ పాఠాన్ని మౌన పఠనం చేయండి. చక్కగా అర్థం చేసుకోండి. మీరు ఎచ్చటెచ్చట ఈ చిత్రాలు చూశారు. ఏమనిపించింది? మీరు కూడా ఇటువంటి చిత్రాలు గీశారా? లేదా చిత్రించాలను కుంటున్నారా? మొదలగు అంశాల గురించి ఆలోచించండి. తరగతిలో చర్చించండి.)

భారతీయ సాంస్కృతిక జీవన సమృద్ధి వెనుక గల ఆదివాసి కళల యొక్క భూమిక పేర్కొనదగినది. నగర సంస్కృతి ప్రభావానికి దూరంగా స్వేచ్ఛ మరియు పారంపరిక సంప్రదాయాలతో ప్రకృతి సహజవనరులనుండి ఆవిష్కరించబడినది ఆదివాసి కళ. ఆదివాసి ప్రజలైన వర్లీలు లేదా వార్లీలు భారతీయ దేశవాళీ ప్రజలు. వీరు ఎక్కువగా మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలైన దాద్రా నగర్ హవేలీ, దమన్ మరియు దయ్యులలో ఉన్నారు. వీరు మాట్లాడే భాషకు లిపి లేదు. 'వర్లీ' అనే పదం 'వర్లా' అనే పదం నుండి వచ్చింది. వర్లా అంటే 'పొలము' లేదా 'భూమి యొక్క ఒక ముక్క' అని అర్థం

వార్లీల జీవన విధానం మనిషికి – ప్రకృతికి నడుమనున్న సంబంధాన్ని చూపించడానికి ఒక చక్కని ఉదాహరణ. వీరు ప్రకృతిని తల్లిగా భావిస్తారు. అదే వారి సంప్రదాయాలకు, ఆచారాలకు మూల స్తంభం. వార్లీ ప్రజలు ప్రకృతిని కాపాడే జ్ఞానం కలిగి ఉన్నారు. వార్లీ చిత్రకళ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పరిసరాలలోని ప్రకృతి సంపదను ఆధారంగా చేసుకొని ఏర్పడింది. వార్లీ చిత్రకళలో ప్రకృతి, ధార్మికవిధి, లగ్నవిధి, దైనందిన ప్రజాజీవనం ప్రతిబింబిస్తుంటుంది. వార్లీలు పక్షులు, జంతువులు, నదీనదాలు, కొండలు, వృక్షాలు, ఇంటి సామాగ్రి, నృత్యములు, పండుగలు, వ్యవసాయ పనులు మొదలైన వార్లీశైలి చిత్రాలను గుడిసెల గోడలపై చిత్రిస్తారు.

వార్లీ జానపద చిత్రకళ చాలా ప్రాచీనమైనది. వీరి చిత్రాలు రేఖాత్మకముగా వృత్తము, త్రిభుజము మరియు చతురస్రము వంటి మూల ఆకారాలు కలిగి ఉంటాయి. ఈ ఆకారాల ఎంపికకు, వారి ప్రకృతి పరిశీలనయే మూలకారణం. వృత్తములు సూర్యుని, చంద్రుని సూచిస్తాయి. త్రిభుజాలు కొండలు, సూటిగా ఉండే చెట్లనుండి తీసుకోబడ్డాయి. చతురస్రము ఒక సంప్రదాయ పవిత్ర స్థలమును సూచిస్తుంది. పెళ్ళి సందర్భములో గుడిసెలకు రంగువేస్తు అర్ధ చతురస్రాన్ని గీస్తారు. ధార్మిక దృష్ట్యా ఈ చిత్రానికి చాలా గౌరవం ఇచ్చెడివారు. చంద్రవంక, ఇంద్రధనుస్సులను చూసి కమాను మరియు అర్ధవృత్తాలను గీశారు. పక్షులు ఎగరడం, చేపలు ఈదడాన్ని పరిశీలించి సమాంతర, నిలువు, అడ్డు రేఖల ఆకారాలను నేర్చుకొన్నారు. దగ్గర దగ్గర గల ఐదు నక్షత్రాలను కలుపుతూ గీసిన ఊహారేఖతో ఒక మిథ్యారూపం ఏర్పడి వారికి పంచభుజాకృతి లభించింది. ఈ విధంగా వార్లీ ప్రజలకు అనేక ఆశ్చర్యకరమైన ఆకారాలు, నిర్మాణాల ప్రేరణ ప్రకృతి సృష్టి నుండి లభించింది.

వార్లీలు తమ సంప్రదాయ చిత్రాలకు రంగులను అతి తక్కువగా వాడుతారు. వీరి చిత్రకళలో తెల్లరంగును అధికంగా ఉపయోగిస్తారు. గోడకు తగిలించే చిత్రాలకు ఎర్ర కావిరాయితో ముందుగా చిత్రాన్ని గీస్తారు. తర్వాత తెల్లరంగు కొరకు బియ్యపుపిండి, నీరు, జిగురు కలిపి ఉంచిన మిశ్రమాన్ని తయారుచేస్తారు. బాగా నమలబడి, ఎటువంచితే అటు వంగే వెదురుపుల్లను కుంచెగా ఉపయోగిస్తారు. వీరు మనుషులు మరియు జంతువుల శరీరాల చిత్రాలను, రెండు త్రిభుజాల కొనలను కలుపడం ద్వారా చూపిస్తారు.

నేడు ఈ వార్లీ చిత్రాలు వస్త్రాలపైన, మనం వాడుకునే సంచులు, పెన్ స్టాండులు, ఫైళ్ళు, కుండీలు మొదలైన అనేక వస్తు సామగ్రిపైన చిత్రింపబడి లభ్యమవుతున్నాయి. ఎంతో అద్భుతమైన ఈ వార్లీ జానపద చిత్రకళా సంపద నశించిపోకుండా మనమంతా ప్రోత్సహించి కాపాడుకోవాలి.